**బ్రెజిల్ అధ్యక్షుడితో భేటీ అయిన ప్రధాన మంత్రి (జూలై 08, 2025)**

జూలై 08, 2025

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ బ్రెజిలియా అధికారిక పర్యటనలో ఉన్నారు. ఆయననేడు బ్రెజిల్ అధ్యక్షుడు శ్రీ లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వాతో బ్రెజిలియాలోని అల్వోరాడా ప్యాలెస్ వద్ద సమావేశమయ్యారు. ఆయన అక్కడికి చేరుకోగానే, అధ్యక్షుడు లూలా సాదరంగా స్వాగతించారు, హృదయపూర్వక ఘనస్వాగతం కూడా పలికారు.

2. ప్రధాన మంత్రి, అధ్యక్షుడు లూలా పరిమిత మరియు ప్రతినిధి స్థాయి ఫార్మాట్లలో చర్చలు నిర్వహించారు, ఇంకా భారతదేశం మరియు బ్రెజిల్ మధ్య బహుముఖ వ్యూహాత్మక భాగస్వామ్యంకి సంబంధించి అన్ని అంశాలను చర్చించారు. భారతదేశం-బ్రెజిల్ స్నేహపూర్వక సంబంధాలకు మద్దతు ఇచ్చే ఉమ్మడి విలువలను వారు పునరుద్ఘాటించారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, ఆరోగ్యం, ఔషధాలు, అంతరిక్షం, పునరుత్పాదక ఇంధనం, వ్యవసాయం, ఆహార ప్రాసెసింగ్, ఇంధన భద్రత, మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు, UPI, సాంప్రదాయ వైద్యం, యోగా, క్రీడా సంబంధాలు, సంస్కృతి, ప్రజల మధ్య సంబంధాలు వంటి రంగాలలో సహకారంపై నేతలు చర్చించారు. కీలకమైన ఖనిజాలు, కొత్త మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, AI మరియు సూపర్ కంప్యూటర్లు, డిజిటల్ సహకారం మరియు మొబిలిటీ వంటి కొత్త రంగాలలో సహకారం కోసం మార్గాలను కూడా వారు అన్వేషించారు.

3. వ్యాపారం మరియు వాణిజ్య విషయాలను చర్చించడానికి ఒక మంత్రిత్వ స్థాయి యంత్రాంగాన్ని స్థాపించడాన్ని ఇరు నేతలు స్వాగతించారు. భారతదేశం-MERCOSUR ప్రిఫరెన్షియల్ ట్రేడ్ అగ్రిమెంట్ విస్తరణతో సహా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని బలోపేతం చేయడంపై వారు చర్చించారు. వచ్చే ఐదేళ్లలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 20 బిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచడానికి గల ఒక లక్ష్యాన్ని నాయకులు ఏర్పాటు చేశారు. ఇంధన రంగంలో కొనసాగుతున్న సహకారాన్ని పరిశీలిస్తూ, రెండు దేశాలలో హైడ్రోకార్బన్ మరియు పునరుత్పాదక ఇంధన రంగాలలో అపారమైన సామర్థ్యం ఉన్నందున పెట్టుబడి అవకాశాలను అన్వేషించడానికి ఇద్దరు నాయకులు అంగీకరించారు.

4. ఏప్రిల్ 2025 లో పహల్గామ్‌లో జరిగిన అనాగరిక ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశానికి అందించిన సంఘీభావం మరియు మద్దతుకు బ్రెజిల్‌కు ప్రధానమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఇది ఉగ్రవాదాన్ని నామరూపాలు లేకుండా ఎదుర్కోవడానికి రెండు దేశాల బలమైన నిబద్ధతను సూచిస్తుంది. ఉగ్రవాదంపై

అసహనాన్ని వ్యక్తం చేస్తూ, అటువంటి అమానవీయ చర్యలను ప్రోత్సహించే వారిపై కఠినంగా వ్యవహరించాలని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. ఉగ్రవాదంపై పోరాడి ఓడించడానికి రెండు దేశాలు కలిసి పనిచేయాలని, ప్రపంచ సమాజంతో కలిసి పనిచేయాలని అధ్యక్షుడు లూలా అంగీకరించారు.

5. ఇరువురు నాయకులు పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ మరియు ప్రపంచ సమస్యల పై కూడా అభిప్రాయాలను పంచుకున్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలితో సహా ప్రపంచ పాలనా సంస్థల సంస్కరణ, బహుపాక్షికతకు తమ నిబద్ధతను వారు పునరుద్ఘాటించారు. వాతావరణ మార్పును ఎదుర్కోవడానికి ప్రపంచ చర్యను బలోపేతం చేయడానికి వారు కలిసి పనిచేయడానికి కూడా అంగీకరించారు. రాబోయే COP30 వాతావరణ మార్పు సమావేశం కోసం బ్రెజిల్‌కు ప్రధాన మంత్రి తన శుభాకాంక్షలను తెలియజేశారు. ప్రపంచ దక్షిణ ప్రయోజనాలను అభివృద్ధి చేయడానికి వారు సన్నిహితంగా పనిచేయడం కొనసాగించడానికి అంగీకరించారు.

6. చర్చల తరువాత, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం, భద్రతా రంగంలో సమాచార మార్పిడి, వ్యవసాయ పరిశోధన, పునరుత్పాదక ఇంధనం, మేధో సంపత్తి హక్కులు మరియు డిజిటల్ సహకారం [ఇండియా స్టాక్] రంగాలలో ఆరు అవగాహన ఒప్పందాలు [వివరాలు **ఇక్కడ** చూడవచ్చు] ఖరారు చేయబడ్డాయి. అధికారిక పర్యటన సందర్భంగా ఉమ్మడి ప్రకటన [**Link**] ఆమోదించబడింది.

7. అధ్యక్షుడు లూలా ప్రధాన మంత్రి గౌరవార్థం విందును ఏర్పాటు చేశారు. గౌరవప్రదమైన ఆతిథ్యం ఇచ్చినందుకుగాను ప్రధాన మంత్రి అధ్యక్షుడు లూలాకు ధన్యవాదాలు తెలియజేశారు మరియు భారతదేశాన్ని సందర్శించడానికి ఆయనను ఆహ్వానించారు.

బ్రెసిలియా

జులై 08, 2025